
నవభూమి
www.navabhoomi.in
5 | విజయవాడ
సోమవారం
11, ఆగస్టు ,2025

# భద్రాచలం-కొవ్వూరు రైల్వే లైన్ డీపీఆర్ సిద్ధం



**దిల్లీ/దెందులూరు ఆగస్టు 10 నవభూమి :** భద్రాచలం – కొవ్వూరు రైల్వే లైన్ డీపీఆర్ సిద్ధం అయ్యిందని, త్వరలోనే పనులు మొదలవ్వబోతున్నాయని ఏలూరు ఎంపీ శ్రీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. ఈ మేరకు మీడియాకు ఒక ప్రకటన విడదల చేసిన ఏలూరు ఎంపీ.ఈ రైల్వే లైనుకోసం గత పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లోనే తేదీ: 02/04/2025 రోజున పార్లమెంట్ సాక్షిగా కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లి, ప్రాజెక్టు పూర్తి చేసేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరిన విషయాన్ని గుర్తు చేశారు. ఏలూరు లోక్‌సభ పరిధిలోని చింతలపూడి, పోలవరం అసెంబ్లీ నియోజకవర్గాలతోపాటు, పాత ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గోపాలపురం, కొవ్వూరు నియోజకవర్గాల ప్రజలు కూడా ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న ?భద్రాచలం–కొవ్వూరు రైల్వే లైన్ పనులను ఇప్పటికైనా మొదలు కాబోతుండటం చాలా సంతోషంగా ఉందని ఎంపీ పుట్టా మహేష్ అన్నారు.సత్తుపల్లి నుంచి అశ్వారావుపేట, జంగారెడ్డిగూడెం, దేవరపల్లి మీదుగా కొవ్వూరు వరకూ 118.9 కిలోమీటర్ల మేర నిర్మించాల్సిన రైల్వే లైన్ కు దాదాపు రూ: 1,695.71 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేయగా, దీనితో విశాఖపట్నం – హైదరాబాద్ మధ్య 100కు పైగా కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉండిపోయిన ఈ ప్రాజెక్టు కోసం ఏడాదికాలంగా తన వంతు కృషి చేశానని, పార్లమెంటులో తనకు మాట ఇచ్చిన ప్రకారం కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ చర్యలు తీసుకున్నందుకు ఏలూరు పార్లమెంటు ప్రజల తరపున ప్రధాని నరేంద్రమోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కు, ఉప ముఖ్య మంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ కు, కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ కు, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ కు ధన్యవాదములు తెలిపారు ఎంపీ. రైల్వే అధికారులు పంపిన డీపీఆర్‌ను ఆమోదించి, పనులు త్వరగా మొదలు పెడతారని ఆశిస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన ప్రకటనలో తెలిపారు.

## మృతి చెందిన నాగరాజు కుటుంబాన్ని ఆర్థిక సాయం చేస్తా: ఎమ్మెల్యే ఆనందరావు



**ఉప్పలగుప్తం-నవభూమి:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన వానపల్లిపాలెం గ్రామానికి చెందిన ధోనిపాటి నాగరాజు కుటుంబ సభ్యులను ఆదివారం అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు పరామర్శించి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాను హామీ ఇచ్చారు స్థానిక సర్పంచ్ నల్ల వెంకటేశ్వరరావు లేకపోవడం ఫోన్లో మాట్లానా ఎమ్మెల్యే ఆనందరావు మృతి చెందిన నాగరాజు వివరాలు తమ ఆఫీసు వద్దకు తెలియపరచాలని సర్పంచ్ వెంకటేశ్వరకు ఎమ్మెల్యే ఆదేశాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి దేశంశెట్టి లక్ష్మీనారాయణ, రోళ్ళపాలెం సొసైటీ అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ దున్నాల ఆదిబాబు, ధోనిపాటి రెడ్డి, సలాది నాగులు, ధోనిపాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరులో అభయాంజనేయ స్వామి ఆలయంలో భారీ అన్నదానం



**దెందులూరు ఆగస్టు 10 నవభూమి:**దెందులూరు గ్రామంలోని ఇంద్రవనం వీధిలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కనుల పండుగ గత రెండు రోజులుగా జరుగుతున్నాయి. దెందులూరు గ్రామ ప్రముఖులు ప్రగతి విద్యాసంస్థల అధినేత మోటపర్తి రాజాబాబు, శ్రీమతి రాజేశ్వరి దంపతులు, సుగిశెట్టి నూకరాజు పద్మశ్రీ దంపతులు సంపంగి అప్పారావు దంపతులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామికి తమలపాకులతో ప్రత్యేక అర్చనలు అభిషేకాలు నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున అభయాంజనేయ స్వామిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా భక్తులు చల్ల చింతలపూడి శివారు కొత్త కమ్మవారిగూడెం గ్రామానికి చెందిన భజన బృందం చే 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా అభయాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి అన్నదానాన్ని తీర్థప్రసాదాలను సేకరించారు

## మన వివాహ వ్యవస్థ చాలా అమూల్యమైనది..బలమైనది

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**దెందులూరు ఆగస్టు 10 నవభూమి:** వివాహ వ్యవస్థ చాలా బలమైనదని రెండు కుటుంబాలను రెండు మనసులను రెండు జీవితాలను ఒకటి చేసే అమూల్యమైన వివాహ వ్యవస్థను ప్రతి ఒక్కరు కాపాడుకోవాల్సిన అవసరం ఉందని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. దెందులూరు తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్, దెందులూరు సహకార సంఘం బ్యాంకు అధ్యక్షులు గారపాటి కొండయ్య చౌదరి కుమార్తె వివాహ నిశ్చితార్థ వేడుకల్లో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, దెందులూరు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లుబాబు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబు, సీతంపేట సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు యలమర్తి వీర వెంకట సత్యనారాయణ అలియాస్ శీనువాసరావు. ప్రభుత్వ సీనియర్ మాజీ న్యాయవాది వీరమాచినేని ప్రభాకర్, పర్వతనేని రామకృష్ణ, ఇప్పిలి వెంకటేశ్వరరావు తో పాటు పలువురు ప్రముఖులు గారపాటి కొండయ్య చౌదరి కుమార్తె వివాహ నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

## జోగన్నపాలెం సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులుగా డాక్టర్ పసుమర్తి మధు


### రెండో సారి కూడా బ్యాంక్ అధక్షు డాక్టర్ పసుమర్తికే



**దెందులూరు ఆగస్టు 10 నవభూమి :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, దెందులూరు నియోజ కవర్గ ముఖ్య నాయకులు డాక్టర్ పసుమర్తి మధుబాబును ను ప్రభుత్వం రెండోసారి సైతం జోగన్నపాలెం సహకార సంఘం బ్యాంకు సొసైటీ అధ్యక్షులుగా నియమించింది, వీరు తోపాటు శ్రీరామవరం గ్రామానికి చెందిన కామిరెడ్డి ధర్మ చౌదరి. సహకార సంఘం బ్యాంకు డైరెక్టర్లుగా, మరో డైరెక్టర్ గా మేదినరావుపాలెం గ్రామానికి చెందిన సిరిసిల్ల రంగారావును నియమించింది. ఈ సందర్భంగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు బొకేలు అందజేసి తనను ఎంపిక చేసినందుకు పార్టీకి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ కి జోగన్నపాలెం గ్రామ ప్రజలకు రైతులకు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలకు డాక్టర్ పసుమర్తి మధు, కృతజ్ఞతలు తెలిపారు

# మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సుడిగాలి పర్యటన

◆ పలువివాహాలకు,శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**అనంతపురం ఆగస్టు 10 నవభూమి:** ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమనీ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. ఆదివారం పలు వివాహాలకు ,శుభకార్యాలకు హాజరయ్యారు. ముందుగా కదిరి మండలం కొక్కంటి క్రాస్ లో పోలం సిద్ధారెడ్డి కళ్యాణ మండపంలో తనకల్లు మండలం సున్నంవారిపల్లికి చెందిన అన్నిమిశెట్టి శివరాం రెడ్డి కుమారుడు వివాహానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.మదనపల్లిలోని కేజీఎన్ కళ్యాణ మండపంలో తనకల్లు మండలం ఎర్రబల్లి కి చెందిన బడా రాజారెడ్డి వారి కుటుంబ సభ్యుల వివాహానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అక్కడికి విచ్చేసిన వారందరిని అప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఓడి చెరువు మండలం బాలప్పగారిపల్లి టీడీపీ కార్యకర్త మునీంద్ర నివాసంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విందు కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. గ్రామంలో టీడీపీ కార్యకర్త కుటుంబాలను పరామర్శించి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు.డబురువారి పల్లి లో ఎద్దుల దామోదర్ రెడ్డి దినకర్మ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.పుట్టపర్తి మండలం గంటల మారెమ్మ సత్యమ్మ దేవాలయం వద్ద నిడిమామిడికి చెందిన భద్ర కుటుంబ సభ్యుల కేశఖండన కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.పుట్టపర్తి మండలం పెడబల్లిలో టిడిపి కార్యకర్త శ్యామల గృహప్రవేశ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను,అభివృద్ధి పనులు చేపట్టిందని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సుపరిపాలన సాగుతోందని అన్నారు.ఎన్నికల ముందు టిడిపి ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు పెన్షన్ల పెంపు, తల్లికి వందనం, మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం ,రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసిందని పేర్కొన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని , నాయకుడు చంద్రబాబును చిర కాలం గుర్తుపెట్టుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే చంద్రన్న ధ్యేయం

◆ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.10వేల కోట్లు రైతు ఖాతాల్లో జమ
◆ పార్టీకి కష్టపడి పనిచేసిన కార్యకర్తకు తగిన గుర్తింపు ఇస్తాం
◆ ప్రమాణ స్వీకారోత్సవంలోసీమాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి






**అనంతపురం ఆగస్టు 10 నవభూమి:** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం గూనిపల్లి ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆదివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు గూనిపల్లి గ్రామానికి విచ్చేసిన మాజీ మంత్రికి టిడిపి కార్యకర్తలు పూల వర్షం కురిపిస్తూ టపాసులు పేలుస్తూ డప్పు వాయిద్యాలు వాయిస్తూ అపూర్వ స్వాగతం పలికారు.భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలతో కలిసి గ్రామంలో చైతన్య రథం పై మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి గూనిపల్లి సింగిల్ విండో అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి డైరెక్టర్ ఏలూరి శ్రీరాములు , మండల టిడిపి కన్వీనర్ మల్లి రెడ్డి,టీడీపీ సీనియర్ నాయకులతో కలిసి ఊరేగింపుగా ప్రాథమిక సహకార సొసైటీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46 లక్షల రైతు కుటుంబాలకు సుమారు 10వేల కోట్లు రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు తెలిపారు. దేశంలోనే అత్యధిక పెన్షన్ మంజూరు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా రాష్ట్రంలో రూ 8700 కోట్లు తల్లి ఖాతాలో నిధులు మంజూరు చేసామని తెలిపారు. మంచి చేసిన కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీ ప్రజలు జీవితాంతం గుర్తుపెట్టుకోవాలని సూచించారు.టీడీపీకి కష్టపడిన కార్యకర్తలకే ప్రభుత్వంలో తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.పార్టీకి కష్టపడిన కార్యకర్తలకు ప్రభుత్వ పదవుల్లో పట్టం కడతామని తెలిపారు. పనిచేయని వారిని పక్కన పెట్టి తీరుతామని హెచ్చరించారు. టిడిపి కార్యకర్తల సంక్షేమమే టిడిపి ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం రాత్రనకా పగలనక అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఈ కష్టం వచ్చినా తాను అండగా నిలుస్తూ ఆపద్బాంధువుల ఆదుకుంటున్నానని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి గుర్తు చేశారు. పల్లె రఘునాథ్ రెడ్డి ప్రాణం ఉన్నంత వరకు పుట్టపర్తి ప్రజల కోసం నా తుది శ్వాస ఉన్నంతవరకు పనిచేస్తానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్పష్టం చేశారు. అనంతరం గూనిపల్లి ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు శ్రీరాములు ,మండల కన్వీనర్ మల్లిరెడ్డి ,ప్రధాన కార్యదర్శి గంగాధర్, సొసైటీ అధ్యక్షుడు అప్పస్వామి, చెన్నకృష్ణ ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హెరిటేజ్ అమ్మేసి

# పేద కుటుంబాలను దత్తత తీసుకోండి

◆ ప్రజల్లోకి వెళ్ళడానికి కూటమి నేతలకు భయం ◆ సూపర్ సిక్స్ గోవిందా : మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్

**అనంతపురం ఆగస్టు 10 నవభూమి :**.కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలులో విఫలమైందని,చంద్రబాబు హెరిటేజ్ అమ్మేసి పేదలను దత్తత తీసుకోవాలని మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ అన్నారు.ఎన్నికల హామీలు అమలు చేయడం లో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేసారు . మాజీ మంత్రి ఉషశ్రీ సత్యసాయిజిల్లా సోమందేపల్లి మండలం కావేటినాగేపల్లిలో ఆదివారం రీ కాల్ చంద్రబాబు మ్యానీ ఫెస్టో కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ సత్యసాయిజిల్లా వైసిపి అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీ హజరయ్యారు, మాజీ మంత్రి ఉషశ్రీకి గజమాలతో స్వాగతం పలికారు. యువ నాయకులు సూర్యప్రతాప్ రెడ్డి,అభిషేక్ రెడ్డి,శంకరరెడ్డి,శ్రీనాథ్ రెడ్డి,అనంతరం మాజి కన్వీనర్ నారాయణరెడ్డి,కన్వీనర్ గజేంద్ర ఆధ్వర్యంలో ఉషశ్రీ గ్రామంలో ఇంటింటా తిరుగుతు ప్రజలతో కూటమి ప్రభుత్వం గురించి అడిగి,వారి సమస్యలు తెలుసుకున్నారు,అనంతరం మీడియా తో మాజీ మంత్రి ఉషశ్రీ మాట్లాడుతు కూటమి ప్రభుత్వం పీ 4 అనే కొత్త పథకం పెట్టిందని,దాని ద్వారా ఉద్యోగులు,సంపన్నులను పేదవారిని దత్తత తీసుకోవాలని చంద్రబాబు వారి పై ఒత్తిడి తెస్తున్నారని,సమయానికి జీతాలు రాక ఇబ్బంది పడు తున్న ఉద్యోగుల పై ఇలా ఒత్తిడి తేవడం ఎంత వరకు న్యాయమని,పేద ప్రజలు,వారి కుటుంబాల పై అంత ప్రేమ ఉంటే చంద్రబాబు హెరిటేజ్ అమ్మేసి పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలన్నారు,స్థానిక మంత్రి సవిత పూర్తిగ జీరో ఐందని,కడప ఇంచార్జ్ మంత్రి గా ఉండి,మా నాయకుడు జగన్ పై విమర్శలు చేయడం మాని,బిసిలకు పెన్షన్ ఎప్పుడు ఇస్తారో చెప్పాలన్నారు,ఎవరు వచ్చిన కడపలో జడ్పిటిసి ఎన్నికల్లో వైసిపి పార్టీ గెలుస్తుందని,కడప గడ్డ జగన్ అడ్డా అన్నారు . మాజీ మంత్రి ఉషశ్రీ,తల్లికి వందనం కొందరికే పడిందని,నిరుద్యోగ భృతి మరచిందన్నారు,రాబోయే ఎన్నికల్లో వైసిపీ గెలిచి జగన్ సియం ఔతారని మాజి మంత్రి ఉషశ్రీ తెలిపారు,ఈ కార్యక్రమంలో హనుమంతరెడ్డి,సూర్య ప్రతాపరెడ్డి,అభిషేక్ రెడ్డి,శంకర్ రెడ్డి,శ్రీనాథ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,జనార్దన్ రెడ్డి, వెంకటరామిరెడ్డి,ఆనంద్ కుమార్,శంకర్ రెడ్డి,లక్ష్మీనారాయణ,బాబీ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,జిత్తురెడ్డి,సుదర్శన్ రెడ్డి,చాలకురు లక్ష్మినరసప్ప,కంబాలప్ప, ముద్దపుకుంట కిష్టప్ప,కో ఆప్షన్ మెంబర్ రఫీక్,వైస్ ఎంపిపి వెంకటనారాయణరెడ్డి,కేతగానిచెరువు,బ్రాహ్మణపల్లి,జూలుకుంట గ్రామాల సర్పంచులు రామాంజినేయులు,జీలాన్ ఖాన్,సోము,సోమందేపల్లి మేజర్ పంచాయితి ఉప సర్పంచ్ వేణు,గాజుల శ్రీకాంత్,రవీ పాల్గొన్నారు.






## ఘనంగా జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఇప్పిలి వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు




**దెందులూరు ఆగస్టు 10 నవభూమి :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, దెందులూరు మాజీ ఎంపీటీసీ, బీసీ సెల్ ఏలూరు జిల్లా అధ్యక్షులు ఇప్పిలి వెంకటేశ్వరరావు యాదవ్ జన్మదిన వేడుకలు దెందులూరు గ్రామంలో అంగరంగ వైభ వంగా జరిగాయి. దెందులూరు సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు గారపాటి కొండయ్య చౌదరి, ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, దెందులూరు గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ, గ్రామ టిడిపి అధ్యక్షులు కొల్లిపర భాస్కరరావు, కొటకల గణేష్, పంచాయతీ వార్డ్ మెంబర్ బూర్లే బాలకృష్ణ బాలు యాదవ్, నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దెందులూరు నియోజకవర్గం ఎన్నికల వ్యూహ ప్రణాళిక కర్త ఇప్పిలి వెంకటేశ్వరరావు జన్మదిన సందర్భంగా పదో వార్డ్ సెంటర్లో దెందులూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఇప్పిలి వెంకటేశ్వరరావు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పిలి వెంకటేశ్వరరావును దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, మండల టిడిపి అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లుబాబు, తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరు నాని బాబు, సీనియర్ నాయకులు వీరమాచనేని ప్రభాకర్, బొడ్డేటి మోహన్ బాబు, నున్న లక్ష్మణ్, పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఇప్పి వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## స్నేహితుడు కుటుంబానికి సహాయం చేసిన 1997-98 గొల్లవిల్లి హైస్కూల్ పూర్వ విద్యార్థులు



**ఉప్పలగుప్తం (నవభూమి):**1997–98 బ్యాచ్10వ తరగతి పూర్వ విద్యార్థి అరవవీర వెంకటరమణ సత్యనారాయణ వాడప్రు ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందాడు అతనికి భార్య, కుమారుడు, కుమార్తె తో పాటువృధాప్యం లో ఉన్న తల్లిదండ్రులు కూడా ఉన్నారు అతను మరణించడం వలన, అతని కుటుంబం ఆర్థిక ఇబ్బందులు లో పడింది అది తెలుసుకొని అతని 1997–98బ్యాచ్ 10వ తరగతి గొల్లవిల్లి ఫ్రెండ్స్ తలో వంతు సహాయం చేసిన అమౌంట్ ఆదివారం వాళ్ళ కుటుంబం సభ్యులకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లోకోదూరి పల్లంరాజు, నాగిరెడ్డి రాంబాబు, మారిశెట్టి నాగకృష్ణమూర్తి, సలాది తాతారావు, గనిశెట్టి చిరంజీవి , ఆదివారపుపేట చిన్నారావు, బొంతు చిట్టిబాబు, పాలకొల్లు సుబ్రహ్మణ్యం, బిక్కిన ఏసుబాబు, గుత్తుల రాజు, మారిశెట్టి దుర్గారావు చిప్పాడ ప్రసన్న, జున్నూరి నాగబాబు పాల్గొన్నారు.

## మండూరు సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులుగా కొనకళ్ల శివమణి గౌడ్



**దెందులూరు ఆగస్టు 10 నవభూమి :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, గౌడ్ సంఘం దెందులూరు నియోజకవర్గం అధ్యక్షులు, వేగివాడ గ్రామానికి చెందిన టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కొనకళ్ళ శివమణి గౌడ్ ను ప్రభుత్వం మండూరు సహకార సంఘం బ్యాంకు సొసైటీ అధ్యక్షులుగా నియమించింది, వీరు తోపాటు మండూరు సహకార సంఘం బ్యాంకు డైరెక్టర్లుగా వెలవెల నాగరాజు, మరో డైరెక్టర్ గా బట్టు రాజారావులను నియమించింది. ఈ సందర్భంగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు బొకేలు అందజేసి తనను ఎంపిక చేసినందుకు పార్టీకి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పెదవేగి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈడుపుగంటి అనిల్ కుమార్, తాళ్ల గోకవరం గ్రామ సర్పంచ్ నెక్కలపూడి సురేష్ బాబు, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు మండూరు సహకార సంఘం అధ్యక్షులుగా ఎంపికైన కొనకళ్ల శివమణి గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు

## అన్నదాతల అభ్యున్నతికి కృషి చేయాలి: ఎమ్మెల్యే ఏలూరి



**పర్చూరు, ఆగస్టు 10 (నవభూమి)** పర్చూరు నియోజకవర్గంలోని పలు సహకార సంఘాలకు ప్రభుత్వం నూతన త్రిసభ్య కమిటీలను నియమించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ, రైతాంగానికి సహకార సంఘాలు వెన్నుదన్నుగా నిలిచి, అన్నదాతల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.కొలలపూడి పిఎసిఎస్ చైర్మన్‌గా తాటి నాగార్జున, వలపర్లలో కంభంపాటి హనుమంతరావు, చింతగుంపలలో బత్తుల శ్రీనివాసరావు, నీలాయపాలెంలో తుమాటి రంగనాయకులు, కారంచేడు లో పోతిని నాగేశ్వరరావు, కుంకలమర్రులో ఇండ్లమూడి బంగారు బాబు, కొడవలి వారి పాలెంలో కోసరాజు సునీల్, అడుసు మల్లిలో పోపూరి శ్రీనివాసరావు చైర్మన్‌లుగా బాధ్యతలు స్వీకరించారు. వీరితో పాటు డైరెక్టర్లను కూడా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఎమ్మెల్యే ఏలూరి, నూతన కమిటీలు రైతులకు విస్తృత సేవలు అందించాలని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి రైతాంగ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి చెరువతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ శిలాఫలకం ఏర్పాటు



**పెద్దపంజాణి నవభూమి న్యూస్ ఆగస్టు 10:**పెద్దపంజాణి మండలం రాజు పల్లి పంచాయతీ రాజు పల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శిలాఫలకం పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి సూచనల మేర అంబేద్కర్ శిలాఫలకాన్ని మాల మహానాడు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది.

రాజు పల్లి గ్రామంలో బాల రెడ్డి సొంత స్థలం అంబేద్కర్ శిలాఫలకానికి ఆవిష్కరించడానికి ఐదు అడుగుల సొంత స్థలాన్ని ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఆర్.అశోక్ మాల మహానాడు మండల అధ్యక్షుడు టీ ఏం.మంజునాథ్ ప్రచార కార్యదర్శి కె తిప్పయ్య కార్యదర్శి రామచంద్ర మండల్ యువత అధ్యక్షులు పీ వెంకటేష్ దాసినంపల్లి శివయ్య అప్పనపల్లి మునిరత్నం జయరాం జయప్ప ఎల్లప్ప మరియు ప్రజా సంఘ నాయకులు రాజు పల్లి పంచాయతీ దళిత కుటుంబ సభ్యులు రాజు పల్లి టిడిపి పంచాయతీ ప్రెసిడెంట్ మంజునాథరెడ్డి భాను ప్రతాప్ రెడ్డి రాజేష్ రెడ్డి బలరేడ్డి వాళ్ల కుమార్ రెడ్డి చందు మోహన్ రెడ్డి గ్రామస్తులు నాగరాజా అంజప్ప శివయ్య ఇంకా కొంతమంది గ్రామస్తులు పాల్గొని ఈ శిలాఫలకాన్ని ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా జరుపుకున్న రాజు పల్లి పంచాయతీ కులమత బేధాలు లేకుండా అందరూ కలిసి ఆనందంగా జరుపుకోవడం జరిగింది

## గాలాయగూడెం సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులుగా పూజారి వెంకటరత్నం నాయుడు



**దెందులూరు ఆగస్టు 10 నవభూమి :** దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ గాలాయగూడెం సహకార సంఘం బ్యాంకు ను జనసేనకు కేటాయించారు. జనసేన సీనియర్ నాయకులు, గాలాయగూడెం గ్రామానికి చెందిన పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం దెందులూరు నియోజకవర్గం అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడునును ప్రభుత్వం గాలాయగూడెంసహకార సంఘం బ్యాంకు సొసైటీ అధ్యక్షులుగా నియమించింది, వీరు తోపాటు గాలాయిగూడెం సహకార సంఘం బ్యాంకు డైరెక్టర్లుగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మండూరి బుజ్జి గోపాల్ ను మరో డైరెక్టర్ అక్కినేని కుచేంద్రులను నియమించింది. ఈ సందర్భంగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు బొకేలు అందజేసి తనను ఎంపిక చేసినందుకు జనసేన పార్టీకి, కూటమి సభ్యులకు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి జనసేన భాజపా నాయకులు నూతన సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షుడిగా ఎంపికైన పూజారి వెంకటరత్నం నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు.

## వైసిపి కార్యకర్తలకు అండగా ఉంటా: ఉషశ్రీ చరణ్







**అనంతపురం ఆగస్టు 10 నవభూమి బ్యూరో :**శ్రీ సత్య సాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గం.సోమందేపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి, గుడిపల్లి, వెలదడకల, పంచాయితీలలో, తుంగోడు పంచాయతీలోని కావేటినాగేపల్లి నందు రచ్చబండ కార్యక్రమం నిర్వహించి, సోమందేపల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి "బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ" కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ పాల్గొన్నారు.బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమానికి అడుగడుగున్న అపూర్వ ఆదరణ లభించింది.సూపర్ సిక్స్ పథకాలంటూ మోసం చేసి అధికారంలోకి వచ్చిన చంద్ర బాబు, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, రైతులకు ఏ ఒక్క పంటకు నష్టపరిహారం చెల్లించలేని చేతకాని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.మంత్రి సవిత అవినీతికి అంతేలేకుండా పోతోందని మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ విమర్శించారు.వైఎస్ఆర్సిపి నాయకులను కార్యకర్తలను అక్రమ కేసులతో భయభ్రాంతులకు మంత్రి సవిత గురి చేస్తున్నారన్నారు.అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే ఉండదు.వైయస్సార్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటానని శ్రీ సత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షురాలు పెనుకొండ వైసిపి ఇంచార్జ్ మాజీ మంత్రి ఉషశ్రీ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సోమందేపల్లి మండల ప్రజాప్రతినిధులు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బ్రాహ్మణపల్లి, గుడిపల్లి, వెలదడకల, తుంగోడు పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం



**దెందులూరు. ఆగస్టు 10 నవ భూమి:** "పెదవేగి మండలం లక్ష్మీపురం గ్రామంలోని శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో జరిగిన శ్రీ వినాయక విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారికి లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ మేక కనకరాజు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వ స్వాగతం పలికి శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందించారు.



## నేత్రదానానికి ముందుకొచ్చి..

# స్ఫూర్తిగా నిలిచిన ఎమ్మెల్యే దగ్గుపాటి

- ఆలయాల్లో పూజలు,సేవా కార్యక్రమాలతో అభిమానం చాటుకున్న కార్యకర్తలు
- అర్బన్ నియోజకవర్గంలో ఘనంగా ఎమ్మెల్యే దగ్గుపాటి జన్మదిన వేడుకలు
- ఈ పదవి ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్టిన భిక్ష





**అనంతపురం ఆగస్టు 10 నవభూమి:** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తన జన్మదినం సందర్భంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. తన మరణానంతరం తన నేత్రాలను దానం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఇవాళ అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దగ్గుపాటి జన్మదిన వేడుకలు భారీ స్థాయిలో నిర్వహించారు. 50 డివిజన్లు, 4 పంచాయతీలలో ఆయన జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా దగ్గుపాటి నివాసంలో ఉదయం వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆయన రైల్వే స్టేషన్ మార్గంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, కోర్టు రోడ్డులో ఉన్న శ్రీ వరదాంజినేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత దగ్గుపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన కుమార్తె ఆశ్రిత రోగులకు వారు బంధువులకు, అన్నదానం, పాలు బ్రెడ్డు పంపిణీ చేశారు. నారాయణపురంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనాథాశ్రమంలో వస్త్ర దానం, స్కూల్ పిల్లలకు యూనిఫామ్ పంపిణీ చేశారు. కొంతమంది పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేకు అంతా మంచి జరగాలని పలు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. కోర్టు ఆంజనేయ స్వామి దేవాలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్బన్ టీడీపీ కార్యాలయం వద్ద భారీ స్థాయిలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించారు. టిడిపి నాయకులు పళ్ళతో ఏర్పాటు చేసిన భారీ గజమాలతో ఎమ్మెల్యే దగ్గుపాటిని సన్మానించారు. భారీ కేక్ ను కేక్ కట్ చేసి ఎమ్మెల్యే దగ్గుపాటి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా జై దగ్గుపాటి అన్న నినాదాలతో మారుమ్రోగించారు. పార్టీ కార్యాలయం వద్ద రెడ్ క్రాస్ తో పాటు ఆలంబన జనార్ధన్ ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కల్పించారు. ముందుగా తన నేత్రాలను దానం చేసి.. ఎమ్మెల్యే దగ్గుపాటి స్ఫూర్తిగా నిలిచారు. ఎమ్మెల్యే తోపాటు వారి సతీమణి శ్రీలక్ష్మి, కుమార్తె అశ్రితలు నేత్రదానం అందించారు. మనం చనిపోయిన తర్వాత మనకు వెలుగునిచ్చే విధంగా దేవుడు మంచి అవకాశం ఇచ్చారని..ప్రతి ఒక్కరూ నేత్రాలను దానం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరోవైపు తనకు వచ్చిన ఈ ఎమ్మెల్యే పదవి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెట్టిన భిక్ష అని అన్నారు. తనకున్న ఈ స్థాయికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అన్నారు. ఎప్పటికీ వారికి రుణపడి ఉంటానన్నారు. నన్ను నమ్మి ఇంత భారీ మెజారిటీతో గెలిపించిన అనంతపురం ప్రజలకు శక్తి ఉన్నంతవరకు పనిచేస్తానన్నారు. నాలుగేళ్లలో అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, దగ్గుపాటి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏలూరి కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

- భారీగా తరలివచ్చిన ప్రజలు
- ప్రజా సేవే లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి వైద్య సేవలు





**పర్చూరు, ఆగస్టు 10 (నవభూమి)** ఎమ్మెల్యే ఏలూరి సారథ్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి ప్రజలు భారీగా హాజరయ్యారు. నోవా అగ్రి గ్రూప్, ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ శిబిరం జరిగింది.ఉదయం మొదలుకొని క్యాంపు ప్రాంగణం జనసందోహంతో కిక్కిరిసింది. మహిళలు, పురుషులకు వేర్వేరు కౌంటర్లు, ప్రత్యేక షామియానాలు, మంచినీటి సదుపాయం, భోజన వసతి వంటి ఏర్పాట్లు క్యాంపు ప్రతినిధులు చేశారు. మొదట బీపీ, షుగర్, రక్తపరీక్షలు నిర్వహించి, అనంతరం ఉచిత కంటి పరీక్షలు చేపట్టారు. మొత్తం 751 మంది హాజరుకాగా, 334 మందిని శస్త్రచికిత్సలకు రిఫర్ చేశారు.శిబిరం ప్రారంభానికి ముందు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు తొండెపు ఆదినారాయణ, సీనియర్ నాయకులు కామేపల్లి హరిబాబులు తదితరులు ప్రసంగించారు. నియోజకవర్గంలో ఎవ్వరూ కంటి సమస్యలతో ఇబ్బందులు పడకూడదన్న లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి నిరంతరం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని, రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవలో నిలుస్తున్నారని వారు కొనియాడారు.కార్యక్రమంలో మార్టూరు మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, నల్లపునేని రంగయ్య చౌదరి, రాయపాటి సీతయ్య, తారక రామారావు, సాంబయ్య, పోపూరి శ్రీనివాసరావు, శివ నాగేశ్వరరావు, అడుసుమల్లి శ్రీనివాసరావు, కోటా కృష్ణ, గోరంట్ల శ్రీనివాసరావు, సుబ్బయ్య, మందపాటి అంజయ్య, శరత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాల ప్రాంతాలను

# పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**బాపట్ల - నవభూమి :** బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశాలను అనుసరించి పురపాలక సంఘ పరిధిలోని 3 వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ లో ఆదివారం సాయంత్రం బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారిణి పి.గ్లోరియా, మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆర్డీవో పి. గ్లోరియా ప్రమాదకర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పురపాలక సంఘం తీసుకుంటున్న చర్యలను గురించి కమిషనర్ ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. గడిచిన కొన్ని రోజుల నుండి విధిగా దోమల నివారణకు ప్రతిరోజు ఫాగ్గింగ్ నిర్వహిస్తున్నామని, నీటి నిలువల పైన యాంటీ లార్వాల్ పిచికారి చేస్తున్నామని అన్నారు. దోమల లార్వ వృద్ధి చెందకుండా ఇప్పటికే పట్టణంలోని అన్ని నీటి కుంటల లో దోమల లార్వాను తినే గంబూషియా చేపలను నీటిలోనికి విడుదల చేశామని అన్నారు. వార్డులలోని అన్ని డ్రైనేజీల లో మట్టి పూడికలు యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నామని తెలియజేశారు. రాజీవ్ గాంధీ కాలనీను అనుకోని వున్న నీటి కుంట లోని నీటిని గత 3 రోజులుగా మోటార్ల ద్వారా డ్రైనేజీ లోనికి తరలిస్తున్నామని వివరించారు.ఈ చెరువు దగ్గర కొన్ని షెడ్యూల్డ్ తెగల కుటుంబాలు గత కొన్ని సంవత్సరాల నుండి అక్కడే నివసిస్తున్నారన్నారు. లోతట్టు ప్రాంతం అయినందున వర్షాకాలం రావడం మొదలు,ఆ చెరువు నిండడం ద్వారా ఆ నీరు గృహ సముదాయాల మధ్యకు రావడం ద్వారా అనేక సంవత్సరాల నుండి ఆ కుటంబాలు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవడం దాని ద్వారా ప్రమాదకర వ్యాధులైన డెంగ్యూ, మలేరియా ద్వారా అనేక ఇబ్బందులకు గురైన పరిస్థితులను గురించి మున్సిపల్ కమిషనర్ ఆర్డీవో గ్లోరియా కి వివరించారు. శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ దృష్టికి ఈ సమస్య తీసుకుని వెళ్లడం ద్వారా నీటి కుంటను పూడ్చడం ద్వారా వర్షాకాలం లో చెరువులో నీటి నిల్వలు లేకుండా ఉండవని దాని వల్లన వారి గృహాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉండదని వారి ఇబ్బందిని తొలగించవచ్చని మున్సిపల్ కమిషనర్ ఆర్డీవో గ్లోరియాకి తెలియజేశారు. అనంతరం ఆ కాలనీవాసులతో ఇరువురు కాసేపు ముచ్చటించారు. ప్రమాదకర వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు.అనంతరం ఆర్డీవో గ్లోరియా ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడారు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని,కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, ప్రజలు గ్రహాల గృహ చుట్టుపక్కల పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గృహాల మధ్యలో నీటి తొట్టెలను గుర్తించి వాటిలో ని నీటిని తొలగించాలన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని,ఎటువంటి అత్యవసర అనారోగ్య పరిస్థితులలోనైన సమీపంలోని ఆరోగ్య కేంద్రాల లో సంప్రదించాలని సూచించారు. అత్యవసర పరిస్థితి దృష్ట్యా సచివాలయ ఏ.ఎన్.ఎం, ఆశ వర్కర్లు మీ గృహాలను సందర్శిస్తారని వ్యాధులను గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరిస్తారన్నారు.వారి వెంట పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## గాలాయగూడెం సహకార సంఘం సొసైటీ బ్యాంకు డైరెక్టర్లుగా బిజెపి సీనియర్ నాయకులు మండూరి బుజ్జి గోపాల్ ఎంపిక



**దెందులూరు ఆగస్టు 10 నవభూమి :** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, కూటమి దెందులూరు మండలంలో విజయవంత అవడానికి విశేషమైన కృషిచేసిన దెందులూరు మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన గాలాయగూడెం గ్రామానికి చెందిన భాజపా సీనియర్ నాయకులు మండూరి బుజ్జి గోపాల్ ను గాలాయగూడెం సహకార సంఘం బ్యాంకు సొసైటీ (త్రిసభ్య) కమిటీ డైరెక్టర్లుగా మండూరి బుజ్జి గోపాల్ ను ఎంపికయ్యారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, పార్టీ జనతా పార్టీ దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ, మండల పార్టీ గాలాయగూడెం భాజపా నాయకులు తోట ఆంజనేయులు, పలువురు నాయకులు రైతులు మండూరి బుజ్జి గోపాల్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో గాలాయగూడెం సహకార సంఘం బ్యాంక్ డైరెక్టర్ గా ఎంపిక చేసిన దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కీ, భారతీయ జనతా పార్టీకి కూటమి సభ్యులకు గాలాయగూడెం గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు

## నగరంలో జాతీయ జెండాలతో ఘనంగా ర్యాలీ



**అనంతపురం ఆగస్టు 10 నవభూమి:** ఈరోజు అనంతపురం నగరంలో స్థానిక కృష్ణ కళామందిర్ నుంచి సప్తగిరి సర్కిల్లో జాతీయ జెండా వరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా పురస్కరించుకొని జాతీయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖులు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , సందిరెడ్డి శ్రీనివాసులు సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ ఎస్ ఏ కోరి చిరంజీవి రెడ్డి కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పురస్కరించుకొని గత సంవత్సరం మన దేశంలో ఎంతో ఘనంగా నిర్వహించమని అదే ఉత్సాహంతో ఈసారి కూడా నరేంద్ర మోడీ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని అనేక కార్యక్రమాలు ఇచ్చారని దేశ ప్రజలు ఈ దినోత్సవాన్ని ఒక పండుగలాగా చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అనంతపురం నగరంలో ఈరోజు జాతీయ జెండా పట్టుకుని రాజకీయాలకతీతంగా అనేకమంది ప్రజాప్రతినిధులతో ర్యాలీ నిర్వహించడం ఆనందకరమని, అలాగే ప్రతి ఇంటి మీద కూడా జాతీయ జెండాని కట్టి వారి యొక్క కుటుంబ సభ్యులతో స్వాతంత్ర దినోత్సవం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు నగరంలో ఉన్నటువంటి అనేకమంది విద్యార్థి విద్యార్థినులు, జాతీయవాదులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నగరంలో ఉన్నా ప్రజా ప్రతినిధులు అశోక్ రెడ్డి, పై లా నరసింహయ్య ,ఈశ్వర్,నాగరాజు, ఆంజనేయులు,రాజేష్, ఆనంద్, లక్ష్మయ్య, చక్రధర్, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి విభాగం నాయకుడు గణేష్ , మారుతి, అయ్యన్న, కాటమయ్య, సాయి వివేక్,రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

## విజయరాయి సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులుగా బొప్పన సుధాకర్



**దెందులూరు ఆగస్టు 10 నవభూమి :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, దెందులూరు నియోజకవర్గం బాపిరాజుగూడెం గ్రామానికి చెందిన టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ గా ఉన్న బొప్పన సుధాకర్ ను రెండవసారి విజయరాయి సహకార సంఘం బ్యాంకు అధ్యక్షులుగా ప్రభుత్వ ం నియమించింది. ఈ సందర్భంగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు విజయరాయి సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు గా ఎంపికైన బొప్పన సుధాకర్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్కు బొకేనం అం దజేసి తనను ఎంపిక చేసినందుకు పార్టీకి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పెదవేగి మండలంతో పాటు బాపిరాజు గూడెం రామచంద్రపురం తదితర గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు బొప్పన సుధాకుపలువురుకు శుభాకాంక్షలు తెలిపారు

## గుండుగొలను విశాల సహకార పరపతి సంఘం చైర్ పర్సన్‌గా కొండబాబు


**దెందులూరు, ఆగస్టు 10 నవభూమి :** గుండుగొలను విశాల సహకార పరపతి సంఘం చైర్ పర్సన్‌గా గుండుగొలను గ్రామానికి చెందిన సిరి బత్తిన వీర వెంకట సత్యనారాయణ(కొండబాబు) నియమితులయ్యారు. సీనియర్ తెలుగుదేశం నాయకునిగా కొనసాగుతున్న శిరిబత్తిన కొండబాబు గతంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల పరిధిలో గల అప్పటి భీమడోలు మండల పరిషత్ అధ్యక్షులుగా పనిచేశారు. పాలక మండలి త్రి సభ్య కమిటీ చైర్పర్సన్ గా ఈయనతో పాటు పర్సన్లు గా భలే మురళీకృష్ణ, మామిళ్ళపల్లి సాయి కృష్ణ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పలువురు సిరిబత్తిని కొండబాబును అభినందించారు



నవభూమి
www.navabhoomi.in
7 | విజయవాడ
సోమవారం
11, ఆగస్టు ,2025

# ముగిసిన కేంద్ర పర్యవేక్షక బృందం పర్యటన

**పెద్దపంజాణి నవభూమి న్యూస్ ఆగస్టు 10:** పెద్దపంజాణి మండలం కేలావతి గ్రామ పంచాయతీ పరిధిలోనీ వీరపల్లి గ్రామం నందు కేంద్ర గ్రామీణభివృద్ధి శాఖ అమలు చేస్తున్న పథకాల పర్యవేక్షణ నిమిత్తం శుక్రవారం మండలానికి విచ్చేసిన కేంద్ర బృందం పర్యటన నేటితో ముగిసిందని ఇంచార్జ్ ఎంపీడీఓ శారదా దేవి తెలిపారు వీరు మాట్లాడుతూ కేంద్ర గ్రామీణభివృద్ధి శాఖ ప్రయోజత కార్యక్రమలైన .ఏం.జీ ఎన్ ఆర్ ఈ జీ ఎస్ హౌసింగ్ అవాస్ యోజన, ఎన్ ఆర్ ఎల్ యం, గ్రామపంచాయతీ 15 ఆర్థిక సంగం నిదులు, సామాజిక భద్రత పింఛన్లు,స్వామిత్వ, తదితర కార్యక్రమాల అమలును వీరప్పల్లి లో కేంద్ర బృందాధికారి మనిగండన్ సహాయ బృందాధికారి ప్రశాంత్ కుమార్ వారు పరిశీలించించడం జరిగింది మొదట ఆయా గ్రామ పంచాయతీ యందు గ్రామ సభ నిర్వహించి వీరి పర్యటన ఉద్దేశాన్ని వివరించి తదుపరి ఒక్కో పథకానికి సంబంధించి రైతులు మరియు లబ్ధిదారులతో చర్చించి వారి అభిప్రాయాలను సూచనలను నమోదు చేసుకోవడం జరిగింది తదుపరి ఒక్కో పథకం నుండి గత మూడు సంవత్సరంలో జరిగిన పనులను పరిశీలించడం జరిగినది ఈ సందర్భంగా బృందాధికారులు మాట్లాడుతూ పథకాల అమలు సంతృప్తికరంగా ఉన్నాయని అదేవిధంగా ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేస్తున్న గోకులం షెడ్లు మొక్కల పెంపకము రైతులు చాలా ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు వీరితోపాటు లైసెనింగ్ అధికారి సునీల్ కుమార్ ఉపాధి ఏపీవో మురుగేషన్ ఏపిఎం నీరజ సర్పంచ్, పార్వతమ్మ వీరప్పల్లి ఎంపిటిసి సుబ్రమణ్యం, పంచాయతీ కార్యదర్శులు ఆంజప్ప, రాజశేఖర్, సచివాలయ సిబ్బంది, నాయకులు ఆదినారాయణ, మనోహర్, హరినాథ్, వెంకటప్ప,రాజా బాబు, వేణు కుమార్, గంగిరెడ్డి,మల్లి, ఆనంద, జయరాం రాజు,హరి, మరియు పంచాయతీ లోని గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# 13న జాబ్ మేళా



**మాడుగుల ఆగస్టు 11 నవభూమి:** నియోజక వర్గంలోని దేవరపల్లి మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఈ నెల 13 వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కార్యాలయం ఆదివారం ప్రకటించింది. ఈ సందర్భంగా నియోజక వర్గం లోని నాలుగు మండలాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఎన్డీఏ నాయకులు తమ గ్రామాల్లో ఉన్న నిరుద్యోగులకు ఈ జాబ్ మేళా గురించి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ జాబ్ మేళా ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కార్యాలయం తెలిపింది.

# విశాలాంధ్ర విలేకరిని చంపుతామని బెదిరిస్తున్న కత్తెర గండ్ల సర్పంచ్ భర్త వెంకటరెడ్డి


### బాధితుడు నరసాపురం స్టేషన్లో మైదుకూరు డిఎస్పీకి ఫిర్యాదు





**కాశినాయన ఆగస్టు 10 (నవభూమి):** కాశినాయన మండలంలోని ప్రస్తుతం పనిచేస్తున్న విశాలాంధ్ర విలేఖరి పుల్లూరు మహబూబ్ బాషా అనుపత్రిక విలేకరిని కత్తెర గండ్ల పంచాయతీలోని చెన్నవరం గ్రామానికి చెందిన సర్పంచ్ భర్త వెంకటరెడ్డి వారి బంధువు భాస్కర్ రెడ్డిలు చంపుతామని గ్రామమంతా బెదిరింపు సమాచారం అన్నారు. విశాలాంధ్ర విలేఖరి పుల్లూరు మహబూబ్ బాషా చెన్నవరం గ్రామంలో జరిగిన పంచాయతీ నిధులు అవినీతి జరిగిందని మరియు దూదేకుల స్మశాన ను ఎకరా స్థలం ఉండగా దానిని పది సెంట్లు ప్రస్తుతం ఉన్నది సర్పంచి వాళ్లు ఆక్రమించారని పత్రికల్లో రాసినందుకు అతనిని చంపుతామని బెదిరించినందుకు ఆదివారం నరసాపురం పోలీస్ స్టేషన్లో పుల్లూరు మహబూబ్ భాషా ఫిర్యాదు చేశాడు. అనంతరం పోరుమామిళ్ళకు వచ్చిన మైదుకూరు డిఎస్పి ని కలిసి అక్కడ కూడా ఫిర్యాదు చేసి ఈ విధంగా గుండాయిజం చేస్తున్న వారిపై కేసు నమోదు చేయాలని డీఎస్పీకి విన్నవించుకున్నారు .పత్రికల్లో తప్పు చేసిన వారిపై వార్తలు రాసినందుకు ఈ విధంగా చంపుతామని బెదిరించిన వారిని వెంటనే శిక్షించాలని పత్రిక విలేకరుల సంఘం డిమాండ్ చేశారు

# సమస్య అంటే వెంటనే స్పందించే మంచి మనిషి ఎమ్మెల్యే వేగేశన

**బాపట్ల - నవభూమి :** మండలంలోని కొండుబోట్లవారిపాలెం నుంచి పిన్నిబోయినవారిపాలెం కాలువ శనివారం ఉదయం తెల్లవారుజామున గండిపడగా రైతుల ద్వారా విషయం తెలుసుకున్న నీటి సంఘం ప్రెసిడెంట్ మద్దిబోయిన సోమరాజు వెంటనే వెళ్లి పరిశీలించి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మకి విషయం తెలియపరచి ఆయన సూచనలతో సంబంధిత అధికారులు కలుపుకొని వెంటనే గండి పూడ్చడం జరిగింది.సకాలంలో స్పందించి ఎలాంటి పంట నష్టం కలగకుండా సంబంధిత రైతులతో కలిసి గండి పూడ్చటం పట్ల గతంలో కొన్ని సంవత్సరాల నుండి పంట కాలువలు అధ్వాన స్థితిలో ఉండగా కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత పంట కాలవలు శుభ్రం చేయడం పట్ల రైతులు,గ్రామ ప్రజలు ఎమ్మెల్యే నరేంద్ర వర్మకు,నీటి సంఘం ప్రెసిడెంట్ మద్దిబోయిన సోమరాజుకి,కూటమి ప్రభుత్వానికి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మద్దిబోయిన సోమరాజు మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో పంట కాలువలను అసలు పట్టించుకోలేదని రైతులకు నీరే విడుదల చేయలేదని రైతులు నీరు లేక పంట పొలాలు బీడు బారిన పరిస్థితులు చూసామని,ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో సకాలంలో నీటి విడుదల చేయడం జరిగిందని,రైతులకు వ్యవసాయ పనిముట్లు అందజేయడం జరిగిందని,అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు డబ్బులు జమ చేయడం జరిగిందని, ఎవరి హయాంలో కాలువలు బాగుపరిచారు. రైతులు అందరూకి తెలుసు అని,కొంతమంది వైసీపీ నాయకులు పూర్తి సమాచారం తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు.







# రక్తపు మడుగులతో ముద్దయిపోతున్న జాతీయ రహదారి

◆ వరుసగా రోడ్డు ప్రమాదాలు కారు బైక్ ఢీ









**మర్రిపాడు నవభూమి :** నెల్లూరు ముంబై జాతీయ రహదారి మర్రిపాడు కి సుమారు 5 కిలోమీటర్ల దూరంలో కారు బైకును ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నది. బైక్ లో నడుపుతున్న ఇసుక పల్లి గ్రామానికి చెందినవారు గ్రామంలో పాల పొంగల్లు పెట్టుతున్న సందర్భంగా గోపావరం మండలం గోపవరం గ్రామం వెళ్లి తన కోడల్ని తీసుకుని వస్తున్న సందర్భంలో ఈ ప్రమాద చోటు చేసుకున్నదని బైక్ తొలుతున్న వ్యక్తి దేవుండ్ల రమణయ్య వయసు 40 సంవత్సరాలు కి యెడమ కాలు ఇరిగింది రక్తం గాయాలు అయ్యాయి. ఇద్దరు మహిళలకు గంగమ్మ 40 సంవత్సరాలు అనేవారికి వెన్నుముక ప్యాచర్, వైష్ణవి 20 సంవత్సరాలు అనేవారికి ఎడమ కాలు ప్యాచర్ రక్త గాయాలు అయ్యాయి. తీవ్ర గాయాలు అయిన వారిని 108 అంబులెన్సు సహాయంతో మెరుగైన చికిత్స కొరకు ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించరు ఒకే కుటుంబం ముగ్గురికి కాళ్ళు విరగడం ఎన్నుముక విరగడం గ్రామంలో లబోదిబోమని కొట్టుకుంటున్నారు . సమాచారం అందుకున్న పోలీసు సిబ్బంది కేసు నమోద చేసి దర్యాప్తు చేస్తున్నారు. గత రాత్రి 8గంటల సమయంలో పెట్రోలు బొంకు సమీపంలో లారీ బైకు యాక్సిడెంట్ ప్రమాదంలో చెట్టూరి మహమ్మద్ భాష అక్కడికక్కడే చనిపోగా,డి సి పల్లి టోల్ ప్లాజా వద్ద లారీ ప్రమాదం ఇలా వరుస ప్రమాదాలు చోటు చేసుకోవడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు . ప్రజలు ద్విచక్ర వాహనాలపై ప్రయాణించాలంటేనే ప్రాణం గుప్పెట్లో పెట్టుకొని పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఏ క్షణాన్ని ఏం జరుగుద్దోని భయాందోళనకు గురవుతున్నారు.

### కల్లుగీత కార్మికులకు 10 శాతం

# రాయితీ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

◆ హర్షం వ్యక్తం చేసిన గౌడ సమాజం నాయకులు ◆ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**బాపట్ల - నవభూమి :** రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు 10 శాతం రాయితీ ప్రకటించడంతో గౌడ సంఘాల నాయకులు ఆనందోత్సాహాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ,మాజీ కల్లు గీత కార్పోరేషన్ చైర్మన్ తాత జయప్రకాష్ నారాయణలతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ కార్మికుల చెమట చుక్క విలువ తెలిసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. తెలుగుదేశంపార్టీ కూటమి ప్రభుత్వం సంవత్సరం కాలం పూర్తి చేసుకుని రాష్ట్రాన్ని దేశంలోనే ఆర్థిక అభివృద్ధి దిశగా వెళుతుందన్నారు. కల్లు గీత కార్మికుల కోసం వృత్తిపరమైన అవకాశాన్ని ఇంకా పెంచాలని ఒక ఉద్దేశంతో తెలుగుదేశంపార్టీకి అనాదిగా అండదండలనిస్తూ పునాదిగా నిలబడిన గౌడ సంఘాల కోసం మంచి చేయాలి వారి ఆర్థిక స్థితిగతులు ఇంకా మెరుగుపరిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. వైన్ షాపుల్లో కూడా ప్రత్యేకంగా మళ్ళీ టెండర్లు పిలిచి అటెండర్‌లలో పాల్గొనే ప్రక్రియ గౌడ్‌లకి కల్పించడం బార్ పాలసి తీసుకొచ్చి సుమారుగా 850 పైచిలుకు షాపుల్లో రాష్ట్రం మొత్తం గౌడ సంఫ్నీయులకే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చాలా హర్షించదగ్గ విషయమని కల్లు గీత కార్మిక సంక్షేమానికి ఇది చారిత్రాత్మక నిర్ణయం అంటూ ప్రశంసించారు. బార్ లైసెన్స్ అమౌంట్‌లో 50శాతం డబ్బులకి ఈ లైసెన్స్ ఇచ్చే విధానం నిజంగా కార్మిక సంఘాలు గౌడ్‌లకి కార్మిక సంఘాలు అలాగే కలుగీత కార్మిక సంఘాలు గౌడ్ సామాజిక వర్గం మొత్తం కూడా చాలా గొప్పగా అభివర్ణించాలి,ఆనందపడాలి అని ఈ సందర్భంగా తెలియజేశారు. చంద్రబాబు నాయుడు ఎప్పుడు కూడా బీసీ కులాలు మీద నిలబడిన పార్టీ మనం బీసీలు మనకు అండదండలు అందిస్తున్నారని కులవృత్తులని ఆర్థిక స్వలంబన కల్పించే విధంగా మనం ముందుకెళ్లాలని పాలసీమ మీటర్లోనే కాకుండా మేనిఫెస్టోలోనే కాకుండా అది అవలంబించిన తీరు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని తెలియజేశారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి గౌడ సంఫ్నీయులు అందరూ కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని ఈ ప్రభుత్వంలో 334 ఎక్సైజ్ బ్రాందీ షాపులు ఉంటే దాదాపు 340 షాపులు గౌడ కమ్యూనిటీకి ఇచ్చారు. రాష్ట్రంలో 850 బార్లు ఉంటే 10శాతం గౌడ సంఫ్నీయులకి అంటే 85 షాపులు గౌడ లకి



రాష్ట్రంలో ఇస్తున్నారన్నారు. గతంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2017లో చెట్టు పన్ను ఎక్సైజ్ పన్ను దాదాపు రూ.200 కోట్లు వసూలు చేస్తూ ఉంటే గౌడ కమ్యూనిటీకి కష్టపడి పని చేస్తున్నారని చెట్టు పన్ను రద్దు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని అన్నారు. అదే విధంగా 50 సంవత్సరాల నిండిన కల్లు గీత కార్మికులకి పెన్షన్ సౌకర్యం కల్పించి రూ.4000లు ఆయన ఇచ్చారు. దాదాపు రాష్ట్రంలో 80 వేల మందికి ఈ పెన్షన్ సౌకర్యం కూడా జరిగిందన్నారు. 2016లో చంద్రబాబునాయుడు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆయన దాదాపు రూ.35 కోట్లు సంవత్సరం రెండో సంవత్సరం రూ.75 కోట్లు రూ.105 కోట్లు ఆయన కేటాయించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆదరణ పథకం ద్వారా కల్లుగీత కార్మికులకి గౌడ కమ్యూనిటీకి అందరు కూడా ఆడవాళ్ళతో సహా సైకిల్,సామాగ్రి కొరకు రూ.10000లు 80 వేల మందికి ఇచ్చిన ఘనత ఆయనదన్నారు. బాపట్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పాలాభిషేకం చేయటం అన్నది చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గం పరిశీలకులు బొంతు శివసామిరెడ్డి, మందపాటి ఆంధ్రయ,కర్పూరపు రామారావు,పరిశా రమేష్ గౌడ్,మారీదు వెంకటేశ్వరరావు,కందుల బాల కోటేశ్వరరావు,సురగాని శేఖర్, కర్పూరపు వేణు,మురళి,తాతా చినబాబు,కృష్ణ గౌడ్,విచారపు మునేశ్వరరావు,గుడిపల్లి సాంబశివరావు,రవి,శివ బాబు,పాములు,చలమయ్య, కేసాని వీర రాఘవులు,గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌పై పోరు

**ద్వారకాతిరుమల, నవభూమి:-** స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా ప్లాస్టిక్ భూతాన్ని అంతం చేసేందుకు రాష్ట్ర ప్రభు త్వం కృత నిశ్చయంతో వుంది. ఈ క్రమంలో రాష్ట్రంలోని అన్ని ప్రధా న ఆలయాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడ కంపై నిషేధం విధిం చింది. ఈ మేరకు దేవ దాయ శాఖ కమిషర్ కె.రామ చంద్రమోహన్ ఉత్తర్వులు జారీచేశారు. ఆలయాల్లో పనిచేసే జాయింట్, డిప్యూటీ, సహాయ కమిషనర్లు ఈ ఆదేశాలను తప్పని సరిగా అమలు చేయాలి. సాధారణంగా ఆలయాల్లో పూజా సామగ్రి దుకాణాలు, ప్రసాదాల కౌంటర్ల వద్ద సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ కవర్లు అమ్మకాలు విచ్చలవిడిగా జరుగుతుంటాయి. ఇలాంటి వాటికి చెక్ చెప్పాలని నిర్ణయించింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని ప్రముఖ ఆలయాలైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి, భీమవరం మావుళ్లమ్మ, జంగారెడ్డిగూడెం మద్ది ఆంజనేయస్వామి, నిడదవోలు కోట సత్తెమ్మ, పంచారామ క్షేత్రాలైన పాలకొల్లు క్షీరా రామలింగేశ్వరస్వామి, భీమవరం సోమేశ్వర స్వామి ఆలయాల ప్రాంగణాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను, ఏ ఆకారంలో ఉన్న నాన్ ఓవెన్ బ్యాగ్‌లైనా వినియోగాన్ని పూర్తి స్థాయి లో నిలుపుదల చేయాలి. దేవస్థానం పాట దుకాణాల్లో సైతం వీటి వినియోగాన్ని నిషేధం చాలి. ఆలయాలను ప్లాస్టిక్ రహిత ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకు, ఈ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రతీ ఆలయంలోని సిబ్బందిలో సీనియర్‌ను నోడల్ అధికారిగా నియమిస్తారు. ఆ అధికారి ఎప్పటికప్పుడు ఆయా ప్రాంతాలను పరిశీలిస్తూ ప్లాస్టిక్ వినియోగం లేకుండా చూస్తారు. ఈవోలు తరచూ తనిఖీలు చేస్తారు.. ఇటీవల స్వచ్ఛాం ధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆలయా ల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ కోరిక మేరకు ఈ విధంగా నిర్ణయిస్తూ ఆదేశాలిచ్చారు. ఆలయాల్లో బోర్డుల ఏర్పాటు ఆయా ఆలయాల్లో ప్లాస్టిక్ నిషేధం అమలు ను సూచిస్తూ ఆలయ ఆవరణ బయట, లోపల బోర్డులు ఏర్పాటు చేయాలి. కరపత్రాలు పంపిణీ చేయడంతోపాటు తరచూ మైక్‌లో అనౌన్స్‌మెంట్ చేయాలి. ఆలయ ప్రాంగణం సమీపంలో వ్యాపారాలు చేసే పాట దుకాణ దారులు ఎవరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించకూడదు. ఆలయాల పరిధిలో వ్యాపారస్థులకు ప్లాస్టిక్ నిషేధం అమలుపై నోటీసులు జారీచేయాలి. వ్యాపారులతో సమావేశాలు జరిపి కమిషనర్ ఉత్తర్వులపై స్పష్టత ఇవ్వాలి. ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని తెలపాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై వలంటీర్లు, సిబ్బందితో అప్రమత్తం చేయాలి. ఆలయాలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దడంలో భాగంగా.. ప్లాస్టిక్ వాడకం నిషేధంపై తాము తీసుకున్న చర్యలను సూచిస్తూ ప్రతీనెల కమిషనర్ కార్యాలయానికి ఆలయ అధికారులు నివేదికలను పంపాలి.



# ప్రతి పల్లెల్లో విచ్చలవిడిగా మద్యం

### బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుదే రాజారావు



**బాపట్ల - నవభూమి :** బెల్ట్ షాపులు వలన గ్రామాలలో మద్యం ఏరుల్కె పారుతుందని ఎవరైనా బెల్ట్ షాపులు పెట్టినట్లయితే వారికి బెల్టు తీస్తానని గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుదే రాజారావు ఆరోపణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ నేతల కనుసన్నల్లో బెల్ట్ షాపులు నిర్వహణ జరుగుతున్నదని,ప్రతి పల్లెల్లో,కాలనీల్లో మద్యం విచ్చలవిడిగా సమయంతో సంబంధం లేకుండా దొరుకుతుందన్నారు. ల్కెసెన్సులు ఉన్న షాపుల అనుసంధానంగా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న వ్యాపారుల నియంత్రణలో ఎక్సేంజ్ అధికారులు మామూళ్ల మత్తులో వైఫల్యం చెందారని ఆరోపణ చేశారు. ప్రభుత్వ మద్యం దుకాణాలు పోయి ప్రైవేటు వైన్స్ షాప్‌లు వచ్చేశాయని,కావాల్సిన బ్రాండ్లు కొనుక్కోవచ్చు,తాగొచ్చు,అయితే ఎక్కడో ఉన్న వైన్స్‌కు వెళ్లి కొనుక్కునేందుకు ఇబ్బంది పడకుండా అందుబాటులో కూడా మద్యం దొరికే సౌలభ్యం బెల్ట్ షాపుల ద్వారా జిల్లాలో,బాపట్ల నియోజకవర్గంలోని ప్రతీ పల్లెలోనూ,పట్టణ పరిధిలోని కాలనీల్లోనూ ప్రభుత్వం బెల్ట్ షాపులను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఈ కూటమి ప్రభుత్వం పేదల సంసారంలో మద్యం చిచ్చు పెడుతున్నాయని వాడవాడలా మద్యం ఎక్కడికక్కడ వెలిసిన బెల్ట్ షాపులు ఆదాయం అధికంగా ఉంటుండడంతో బెల్ట్ షాపుల నిర్వహణకు కూటమి నాయకులు పోటీపడుతున్నారన్నారు. ఇదే అవకాశంగా గ్రామాల్లోని కూటమి నాయకులు బెల్ట్ షాపుల నిర్వహణకు ముందుకొస్తున్నారు. అధికారులు కూడా తూతూమంత్రంగా దాడులు,కేసులతో సరిపెడుతున్నారని పేర్కొన్నారు. ఈ బెల్ షాపులపై త్వరలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బెల్ట్ తీసేది ఎవరు ?అనే కార్యక్రమం శ్రీకారం చుట్టుబోతున్నదని పచ్చని పల్లెటూరులలో బెల్ట్ షాపులు పేరుతో సంసారంలో నిప్పులు పోస్తున్నది ఎవరు ఈ కూటమి ప్రభుత్వం కాదా అని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేశారు.

# బకాయిలు చెల్లించని నీటి కనెక్షన్లను తక్షణమే తొలగించాలి

### మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి



**బాపట్ల - నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని అపార్ట్మెంట్లను మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి ఆదివారం ఉదయం పరిశీలించారు. అపార్ట్మెంట్ల కు సంబంధించి త్రాగునీటి సరఫరా విషయమై నీటి పన్నుల బకాయిలు ఏమైనా ఉన్నాయా లేదా సమయానికి అన్ని బకాయిలను చెల్లిస్తున్నారా లేదా అనే విషయాలను గూర్చి ఇంజనీరింగ్ విభాగ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అపార్ట్మెంట్ల త్రాగునీటి కమర్షియల్ మీటర్ల జాబితాను కమిషనర్ తనిఖీ చేశారు. పట్టణంలోని అన్ని అపార్ట్మెంట్లు యజమానుదారులు సక్రమంగానే నీటి పన్నులు చెల్లిస్తున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. పన్నుల బకాయిలు చెల్లించని నీటి కనెక్షన్లను తక్షణమే తొలగించాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. అక్రమ నీటి కనెక్షన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. త్రాగునీటి సరఫరా విషయమై ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో వార్డుల లో పర్యటించి నీటి పరీక్షలను నిర్వహించాలని స్వచ్ఛమైన త్రాగునీరును పట్టణ ప్రజలకు సరఫరా చేయాలని సూచించారు. పైపుల లీకేజీలను గుర్తించి తక్షణమే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తో పాటు ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు .

# పోలేరమ్మ తల్లికి సారే



**బాపట్ల - నవభూమి :** పట్టణంలో పోలేరమ్మ తల్లి ఆలయం వద్ద తూర్పు గోలపాలెం వాస్తవాలు 32వ వార్డ్ వైస్ ప్రెసిడెంట్ నర్రా వెంకటరావు,గొల్లపాలెం వాస్తవ్యులు నక్క గోపి బాపట్ల పట్టణం పోలేరమ్మ తల్లికి సారే ఆదివారం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా పోలేరమ్మ తల్లి దీవెనలు బాపట్ల పట్టణ ప్రజలకు ఎల్లవేళలా తన ఆశీస్సులతో ప్రజలను అండగా ఉంటుందని నర్రా వెంకటరావు,నక్క గోపి కోరుకునట్లు తెలిపారు.

# భీమవరం, పెనుగొండ ఏఎంసీలకు పాలక వర్గాలు

**భీమవరం, నవభూమి:-** భీమవరం, పెనుగొండ వ్యవసాయ మా ర్కెట్ కమిటీలకు పాలకవర్గాలను ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిం ది. భీమవరం ఏఎంసీ గౌరవ చైర్మన్‌గా పబ్లిక్ అకౌంట్స్ చైర్మన్ పులపర్తి అంజి బాబు, చైర్మన్‌గా కలిదిండి సుజాత, వైస్ చైర్మన్‌గా బండి రమేష్‌కుమార్, డైరెక్టర్‌లు గా మైగాపుల గంగారావు, రొంగల కృష్ణ వేణి, గూడూరి దేవిజ్యోతి, ఎద్దు కంఠ మణి, బండి రాజేష్, మోకా శ్రీను, నేల పాటి ఆంబోజి, యర్రంశెట్టి సత్యవీర బ్రహ్మం, యిర్రింకి సుధా రత్నకుమారి, కిల్లంపూడి రమాదేవి, మహమ్మద్ ఖలీల్, యాతం నాగలక్ష్మిలను నియమించారు. పెనుగొండ మార్కెట్ కమిటీకి గౌరవ చైర్మన్‌గా ఎమ్మెల్యే పితాని సత్యనారా యణ, చైర్మన్‌గా బడేటి వీరబ్రహ్మం, వైస్ చైర్మన్‌గా శీలం బాబి భాస్కర్, డైరెక్టర్‌లు గా బొరుసు దుర్గా కల్యాణి, చింతపల్లి జేమ్స్, చిట్టూరి మంగ, దాసరి శ్రీనివాస్, శానబోయిన నోరి సోమ గంగా శంకర్ ప్రకాశ్, బండారు వెంకట కృష్ణ, వంగూరి రామకృష్ణారావు, మల్లిపూడి కమలా కుమారి, బొక్కా పావని, తేతలి అనురాధ, శాన బోయిన యుగంధర్ ఫణి రామదాసు, చిటికెన తాతారావులను నియమించారు.

## కార్మిక, కర్షకుల సమస్యలపై పోరాడిన యోధుడు కామ్రేడ్ బత్తల ఎరుకలయ్య 6వ వర్ధంతి వేడుకలు



**మద్రిపాడు నవభూమి :** ఇసుకపల్లిలో సిపిఎం మాజీ జిల్లా కమిటీ సభ్యుడు కామ్రేడ్ బత్తల కృష్ణయ్య ఆధ్వర్యంలో మండల వ్యవసాయ కార్మికుల సంఘం జిల్లా నాయకుడిగా పనిచేస్తూ అక్షరాస్యత ఉద్యమంలోనూ, సారా వ్యతిరేక ఉద్యమంలోనూ, జిల్లా సమగ్ర అభివృద్ధి పాదయాత్రలోనూ పేదలకు భూములు ఇవ్వాలని ఉద్యమం కీలక పాత్ర పనిచేసిన వంటి వ్యక్తి కామ్రేడ్ బత్తల ఎరుకు లయ్య 6 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా ఆయన స్తూపం వద్ద గ్రామం ప్రజలు అభిమానులు ఆయన స్తూపం వద్ద నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్కపల్లి గ్రామంలో లో పేదలకు 2000 ఎకరాలు భూమిని ఇవ్వాలని వ్యవసాయ కార్మిక ఎర్రజెండాలను పాతించిన అమరవీరుడన్నారు. ఇసుకపల్లిలో 47 కాలనీ ఇల్లును ఐదు సంవత్సరాలు పాటు అవిస్రాంతంగా పోరాడి సాధించిన యోధుడన్నారు గ్రామంలోనే కాకుండా మండలంలోని అన్ని గ్రామాలకు తిరిగి పేద ప్రజల, కష్టజీవుల సమస్యలపై అవిశ్రాంతంగా పోరాడి న యోధులు అన్నారు. వ్యవసాయ కార్మికు సంఘం జిల్లా నాయకులుగా పనిచేశారన్నారు. అక్షరాస్యత ఉద్యమంలోనూ, సారా వ్యతిరేక ఉద్యమంలోనూ, జిల్లా సమగ్ర అభివృద్ధి పాదయాత్రలోనూ పాల్గొన్నారు, పేదలకు భూములు పంచాలని ఉద్యమంలోనూ కీలకంగా పనిచేసినటువంటి వ్యక్తి కామ్రేడ్ బత్తల ఎరుకులయ్య పాల్గొన్నారు. ఆయన పోరాటాలను, ఉద్యమాలను ఆదర్శంగా ఆయన ఆశయాలను తీసుకొని కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసు కొనిపోవాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కామ్రేడ్ బత్తల చిన్న తిరుపాలు, కామ్రేడ్ పెద్ద తిరుపాలు, కామ్రేడ్ బత్తల ఎరుకులయ్య సతీమణి కామ్రేడ్ బత్తల బాల గురవమ్మ,ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కుమార్తె అయిన బి. భారతి, రాజబాబు , గిరి, , నాగరాజు నాగేంద్రమరియు కుటుంబ సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

### నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

### సోమవారం ఉదయం 9.30 నుంచి 1.00 గంట వరకు పిజిఆర్ఎస్

### జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



**అనంతపురం ఆగస్టు 10 నవభూమి బ్యూరో :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారులి. కలెక్టరేట్ లో పిజిఆర్ఎస్ నిర్వహణప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅలి %(మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునులి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారులి. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఆదివాసీలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలి



**బుట్టాయగూడెం,నవభూమి:–** 'ఆదివాసీలు అన్ని రంగాల్లో అభి వృద్ధిని సాధించాలి. ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వం అందిస్తున్న పథకాల ద్వారా స్వయం సమృద్ధిని సాధించాలి.' అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. కేఆర్‌పురంలోని ఐటీడీఏ వద్ద శనివారం జరిగిన అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ముందుగా జడ్పీ చైర్‌పర్సన్‌తో పాటు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, పీవో కె.రాములు నాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి సంబరాలను ప్రారంభించారు. పీవో జాతీయ జెండాను, ఎమ్మెల్యే బాలరాజు ఆదివాసీ జెండాను ఎగురవేశారు. ఆదివాసీ అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ వెనుక బాటుతనాన్ని అధిగమించేందుకు విద్యపై ఆదివాసీలంతా విద్యపై దృష్టి పెట్టాల న్నారు. ఆదివాసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బాలరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం తెలిపారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదా యాలను కాపాడుకోవాలన్నారు. ఐటీడీఏ ద్వారా ఆదివాసీల అభివృద్ధికి ప్రభు త్వం చేస్తున్న కృషిని పీవో రాములు నాయక్ వివరించారు. పీఎం జన్‌మన్‌లో కొండరెడ్డి గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. వివిధ చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివిధ విభాగాల్లో ప్రతిభ చూపిన వారికి అవార్డులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. వివిధ శాఖలు స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి. డీడీ శ్రీవిద్య, ఏపీవో శ్రీనివాస రావు, ఎస్‌డీసీ కిశోర్, ఐసీడీఎస్ పీడీ శారద, ఎంపీపీ కారం శాంతి, జడ్పీటీసీ మొడి యం రామతులసీ, గడ్డమణుగు రవికుమార్, సర్పంచ్ బుజ్జి, వివిధ శాఖల అధికారులు, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ గందరగోళం

**భీమవరం నవభూమి:** ఇంజనీరింగ్ కళాశాలల్లో రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహించకుండానే.. తరగతులకు రండి అంటూ విద్యార్థులకు మెసేజ్‌లు వెళుతున్నాయి. మొదటి విడత కౌన్సెలింగ్‌లో తమకు నచ్చిన బ్రాంచ్, కాలేజ్ రాని వారంతా రెండో విడత కౌన్సెలింగ్ కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ సమయంలో సోమవారం నుంచి తరగతులు ప్రారంభిస్తున్నాం.. సీట్లు పొందిన వారంతా సర్టిఫికేట్‌లు సమర్పించా లని యాజమాన్యాలు స్పష్టం చేయడంతో విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు. సీటు పొందిన విద్యార్థులు తరగతులకు హాజ రైతే అడ్మిషన్ ఫీజులు, హాస్టల్ ఫీజులు చెల్లించాలి. ఒరిజినల్ సర్టిఫికేట్‌లు ఇచ్చేయాలి. రెండో విడత కౌన్సెలింగ్‌లో తమకు నచ్చిన కళాశాలలో సీటు వస్తే అప్పటికే అడ్మిషన్ తీసుకున్న కళాశాల యాజమాన్యాలు సర్టిఫి కేట్‌లు ఇచ్చేందుకు సిద్ధపడతాయా అనేది అనుమానమేనంటూ విద్యార్థులు గుబులు చెందుతున్నారు. అయితే ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని కొన్ని కళాశాలలు విద్యార్థు లకు భరోసా ఇస్తున్నాయి. రెండో విడత కౌన్సె లింగ్ కోసం చూసిన వారంతా సర్టిఫికేట్‌లు ఇవ్వకుండానే కళాశాలలకు రావాలని సూచి స్తున్నాయి. వాస్తవానికి తెలంగాణలో ఇంటర్ చదివిన విద్యార్థులకు ఇక్కడ లోకల్ సీట్లు కేటాయించకపోవడంతో న్యాయస్థానా న్ని ఆశ్ర యించారు. దీంతో రెండో కౌన్సెలింగ్ నిలిచి పోయింది. అదే ఇప్పుడు తొలి విడత సీట్లు ఖరారైన విద్యార్థులకు శాపంగా మారింది. ఏటా పది నుంచి 15 శాతం మంది విద్యా ర్థులు రెండో విడత కౌన్సెలింగ్‌లో మారుతుం టారు. వేరే కళాశాలల్లో చేరేందుకు ఆసక్తి చూపుతారు. ఈ ఏడాది న్యాయపరమైన చిక్కులతో రెండో కౌన్సెలింగ్ నిర్వహించలేదు. ఈ ఏడాది ఉభయ గోదావరి జిల్లాలో రెండు మినహా మిగిలిన కళాశాలల్లో తొలి విడతలోనే దాదాపు సీట్లు భర్తీ అయిపోయా యి. స్పోర్ట్స్, ఎన్‌సిసి కోటాలో భర్తీ చేయక పోవడంతో ఆ సీట్లు మాత్రమే మిగిలాయి. అవి కూడా రెండో విడతలో పూర్తి కానున్నా యి. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని 14 ఇంజనీరింగ్ కళాశాలల్లో 8,012 సీట్లు కన్వీ నర్ కోటాలో భర్తీ అయ్యాయి. రెండు జిల్లా ల్లోనూ ఆరు కళాశాలల్లో కన్వీనర్ కోటాలో కేటాయించిన సీట్లన్నీ భర్తీ అయిపోయి వంద శాతం నమోదు చేసుకున్నాయి.

# దేశ భవిష్యత్‌ను నిర్ణయించేది యువ ఇంజనీర్లే



**తాడేపల్లిగూడెం నవభూమి:–** డిజిటల్ లావాదేవీల్లో భారత్ అగ్రగామిగా ఉందని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్, టెక్నాలజీ) ప్రెసిడెంట్ వి.రాజన్న అన్నారు. శనివారం తాడేపల్లిగూ డెంలోని ఏపీ నిట్‌లో ఏడో స్నాతకోత్సవ వేడుకను ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టన్ ఎన్వీ రమణారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాజన్న మాట్లాడుతూ దేశ భవిష్యత్‌కు డిజిటల్ టెక్నాలజీలే ప్రధాన చోదకశక్తిగా మారనున్నాయన్నారు. దేశభవిష్యత్‌ను నిర్ణయించేది యువ ఇంజనీర్లేనని ప్రపంచంలో నాలుగో ఆర్థిక వ్యవస్థగా భారత దేశం అవతరించబోతుందన్నారు. 97 కోట్ల ఇంటర్నెట్ కనెక్షన్లు, యూపీఐ ద్వారా ఏటా వంద బిలియన్లకుపైగా లావాదేవీలు నిర్వహిస్తుం దన్నారు. విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చు కోవాలని, నచ్చిన పుస్తకాలను చదవడం, సంగీతం వినడం ద్వారా ఒత్తిడిని అధికమించవచ్చన్నారు. ఏపీ నిట్ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ రమణారావు మాట్లాడుతూ దేశం గర్వించే రీతిలో విద్యార్థులు వినూత్న పరిశోధనలు, ఆవిష్కర ణలు చేపట్టాలన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ఎప్పటికప్పుడు కొత్తకొత్త సాంకేతికతలు ఆవిష్కృత మవుతున్నాయని వాటిలో మెలకు వలు నేర్చుకుని పట్టు సాధించిన వారే అగ్రస్థానాల్లో నిలదొక్కుకుం టారన్నారు. విద్యార్థులు విభిన్న ఆలోచనలు చేస్తూ నూతన ప్రాజెక్టులు చేపడితే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. అనంతరం 2021%–%25 బ్యాచ్‌లో బీటెక్‌లో నాలుగేళ్ల ఇంజనీరింగ్ పూర్తి చేసిన 887 మంది విద్యార్థులకు డిగ్రీలు, పీహెచ్‌డీ పూర్తి చేసిన 29 మందికి డాక్టరేట్ పట్టాలతో బంగారు పతకాలు అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్‌శంకర్‌రెడ్డి, డీన్‌లు డాక్టర్ జీ.రవికిరణ్‌శాస్త్రి, డాక్టర్ వి.సందీప్, డాక్టర్ ఎన్.జయరాం, డాక్టర్ హిమబిందు పాల్గొన్నారు. అధికారుల తీరుపై 'పాకా' అసహనం 8 ఎక్కడా లేని నిబంధనలు ఇక్కడే ఎందుకు పెడుతున్నారంటూ ఆగ్రహం స్నాత కోత్సవ వేడుకలలో ఏపీ నిట్ అధికారుల తీరును రాజ్యసభ సభ్యుడు పాకా వెంకటసత్యనారాయణ తప్పుబట్టారు. వాస్తవానికి తాడేపల్లిగూడెం ఏపి నిట్‌లో శనివారం నిర్వహించిన స్నాతకోత్సవ వేడుకలో డిగ్రీలు, డాక్టరేట్ పట్టాలను అందుకోనున్న విద్యార్థుల తల్లిదండ్రులను నిట్ అధికారులు పిలిచారు. తమ పిల్లలు పట్టాలు తీసుకునేప్పుడు చూసి ఆనందిద్దామన్న ఆశతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ కుటుంబసభ్యులతో సుమారు రెండు వేల మంది వేడుకకు హాజరయ్యారు. అయితే నిట్‌లో ఉన్న రవీంద్ర భారతి ఆడిటోరియంలో ఈ వేడుకను అధికారులు నిర్వహించారు. ఆ ఆడిటోరియంలో 800మంది మాత్రమే వెళ్లగలుగుతారు. తొలుత వచ్చిన వారినందరిని అధికారులు ఆడిటోరియంలోకి పంపించారు. స్థలం సరిపోని కారణంగా చాలామంది ఆడిటోరియం వెలుపలే ఉండిపోవాల్సి వచ్చింది. దీంతో వారందరూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అప్పుడే కార్యక్రమానికి వచ్చిన రాజ్యసభ సభ్యుడు పాకా వెంకటసత్యనారాయణ వద్దకు వెళ్లి తమ గోడును వెళ్లబోసుకున్నారు. స్థలం సరిపోనప్పుడు బయట ఏర్పాటు చేయాలి తప్పా కొద్దిమందికే అనుమతి అంటూ తమను అధికారులు బయటే ఆపేశారంటూ పాకాకు విన్నవించారు. ఈమేరకు నిట్ అధికారుల తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేని నిబంధనలు ఈ నిట్‌కు మాత్రమే ఎందుకు అంటకడుతు న్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పరిస్థితి మార్చుకోవాలంటూ హెచ్చరించారు. దీనిపై నిట్ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టన్ ఎన్వీ రమణారావుతో మాట్లాడారు. ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. శాస్త్రవేత్తగా రాణించడమే లక్ష్యం మా నాన్న కృష్ణంరాజు స్టీల్ ప్లాంట్‌లో ఉద్యోగం చేస్తున్నారు. అమ్మ మధు గృహిణి. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లో 9.70 గ్రేడు పాయింట్లు సాధించి ఇనిస్టి ట్యూట్ టాపర్‌గా నిలవడం సంతోషంగా ఉంది. నేను బెంగళూరులోని ఐఐఎస్సీలో ఎంటెక్ చేస్తున్నా. ముందు నుంచి అర్థం చేసుకుని చదవడం అలవాటు. ఆ అలవాటే టాపర్‌గా చేసింది. భవిష్యత్‌లో శాస్త్రవేత్తగా రాణించాలనేది నా లక్ష్యం– కలిదిండి పీటీఎస్ వర్మ, భీమవరం (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్) 'యూపీఎస్సీ'లో ఉద్యోగం సాధిస్తా..మా నాన్న తమ్మన్న రైతు. అమ్మ లత దేవాదాయ శాఖ లో తహసీల్దార్. ప్రస్తుతం మద్రాస్ ఐఐటీలో పీహెచ్‌డీ చేస్తున్నా. బయో ఇంజనీరింగ్‌లో 9.33 గ్రేడు పాయింట్లు సాధించడం చాలా ఆనందంగా ఉ ంది. ఆచార్యులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని అర్థం చేసుకునేవాన్ని. గ్రంధాలయానికి ఎ క్కువ సమయం కేటాయించేవాన్ని. భవిష్యత్‌లో యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్‌లో ఉద్యోగం సాధించాలనేదే జీవిత ఆశయం.– శశాంక్, కర్ణాటక, (బయో ఇంజనీరింగ్) ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యం మా నాన్న వైజాగ్‌లోని టయోటా కంపెనీలో విభాగాధిపతిగా పనిచేస్తున్నారు. అమ్మ గృహిణి. కెమికల్ ఇంజనీరింగ్‌లో 8.82 గ్రేడు పాయింట్లు సాధించడం అనందంగా ఉంది. ప్రస్తుతం బెంగళూరులోని ఐఐఎస్సీ విద్యా సంస్థలో ఎంటెక్ కోర్సు చదువుతున్నా. నా తల్లిదండ్రులు చదువులో నన్ను ఎంతో ప్రోత్సహించారు. భవిష్యత్‌లో ప్రభుత్వ కొలువు సాధించాలనేదే నా లక్ష్యం – సంగెపు అభినవ్, వైజాగ్ (కెమికల్ ఇంజనీరింగ్) నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి మా నాన్న సుందరబాబు అకౌంటెంట్. అమ్మ నాగలక్ష్మి గృహిణి. సివిల్ ఇంజనీరింగ్‌లో 9.44 గ్రేడు పాయింట్లు సాధించినందుకు ఆనందపడుతున్నా. ప్రస్తుతం చెన్నైలోని ఎల్అండ్‌టీ కంపెనీలో త్రీడి మోడలింగ్ డిజైనర్‌గా పనిచే స్తున్నా. నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటే ఏరంగంలోనైనా రాణించవచ్చు. భవిష్యత్‌లో అధికారిణిగా స్థిరపడాలనేదే నా లక్ష్యం – తమ్ము హరిత, అవనిగడ్డ (సివిల్ ఇంజనీరింగ్) నాన్న చదువులో ప్రోత్సహించారు మా నాన్న యోగేంద్రసింగ్ రైతు. ఈఈఈలో 9.42 గ్రేడు పాయింట్లు సాధించడం సంతోషంగా ఉంది. ప్రస్తుతం రిలయన్స్ ఇండస్ట్రీ లిమిటెడ్‌లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్‌గా పనిచేస్తూ.. రూ 7.50 లక్షల జీతాన్ని అందుకుంటున్నా. చిన్నపటి నుంచి నాన్న నన్ను చదువులో ఎంతో ప్రోత్సహించారు. ఆయన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా నిలబెట్టుకున్నందుకు గర్వంగా ఉంది.– ఆదిత్య ప్రతాప్‌సింగ్, ఉత్తరప్రదేశ్ (ఈఈఈ)గూగుల్‌లో జాబ్ సంపాదిస్తా..మా నాన్న సత్తిబాబు రైతు, అమ్మ సాయి స్వప్నదేవి . కమ్యునికేషన్ ఇంజనీరింగ్‌లో 9.48 గ్రేడు పాయింట్లు సాధించడం చాలా ఆనందంగా ఉంది. ప్రస్తుతం అమెజాన్‌లో సాఫ్ట్‌వేర్ డెవలెప్‌మెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తూ రూ. 19 లక్షలు జీతాన్ని అందుకుంటున్నా. గూగుల్ కంపెనీలో ఉద్యోగం సాధించి ఉన్నతస్థాయికి వెళ్లాలన్నదే లక్ష్యం.– చిత్తడి ధనూషాలక్ష్మి, నిడదవోలు (కమ్యూనికేషన్ ఇంజనీరింగ్) సివిల్ సర్వీసెస్‌లో ఉద్యోగం సాధిస్తా..మా నాన్న విజయ్‌కుమార్, అమ్మ కృపాదాసి ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులే. ఇద్దరూ ఉపాధ్యాయులు కావడం వల్ల చదువులో నన్నెంతగానే ప్రోత్సహించారు.

మెకానికల్ ఇంజనీరింగ్‌లో 9.33 గ్రేడు పాయింట్లు సాధించడం చాలా ఆనందంగా ఉంది. ప్రస్తుతం ముంబైలోని ఎల్అండ్‌టీ కంపెనీలో ఉద్యోగం చేస్తూ రూ. 6 లక్షల వేతనం తీసుకుంటున్నా. సివిల్ సర్వీసెస్‌లో ఉద్యోగం సాధించాలనేది లక్ష్యం.

# హా..సుపత్రి!

**ఏలూరు నవభూమి:–** అన్నీ ఉన్నా.. ఏదో అన్నట్లుగా వుంది ప్రభు త్వాస్పత్రుల తీరు. ఏ ఆస్పత్రికి వెళ్లినా ఏదో సమస్య కళ్లకు కట్టినట్లు కనిపిస్తోంది. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఆస్పత్రుల తీరు మెరుగుపడలేదు. డాక్టర్ల కొరత వెన్నాడు తోంది. కొన్నిచోట్ల రోగులకు పరీక్షలు చేయాలన్న ఆ తరహా పరిస్థితే మచ్చుకైనా కనిపించలేదు. అత్యవసరమైతే పక్కాగా వందలు చెల్లించి పరీ క్షలు చేయించుకోవాల్సిందే. ఎమర్జెన్సీ వార్డుల్లో ఏసీలు పనిచేయవు. వార్డుల్లో గాలికి పనికి రాని ఫ్యాన్లు కనిపిస్తాయి. వార్డుల్లో హెచ్‌వోడీల దర్శనం ఓ భాగ్యం. కిందస్థాయి అసిస్టెంట్లతోనే సరిపెట్టుకోవాల్సిందే. ఎక్కడా లేనట్లుగా నూజి వీడులో తల్లీ బిడ్డల సంరక్షణ వార్డులో ఏకంగా వైట్ బుక్ తెరిచారు. అభివృద్ధి, సంక్షేమంటూ ఏ పేషంట్ అయినా ఆ బుక్‌లో కొంత చెల్లించినట్టు లిఖిత పూర్వకంగా నమోదు చేయవచ్చు. అత్య వసర పరిస్థితిలో ఆస్పత్రులకు అంబులెన్స్‌లో వైద్యానికి వెళితే చాలు.. క్షణాల్లో అక్కడి నుంచి వేరే ఆస్పత్రికి రిఫర్ చేస్తూ పంపేస్తారు. ఏలూ రులో ప్రభుత్వ మెడికల్ కాలే జీ పరిధిలోని ఆస్పత్రిలో సీటు లో రోగులకు అందుబాటులో కనిపిం చేది వేళ్లపై లెక్కించే వారే. ప్రభుత్వాసుపత్రిలో తాజా పరిస్థితులను గమనించేం దుకు గురు, శుక్రవారాల్లో 'ఆంధ్రజ్యోతి' బృందం విజిట్ నిర్వహించింది. నూజివీడులో చేతులు తడపాల్సిందే నూజివీడు టౌన్ : రెండేళ్ల క్రితం నిర్మాణం పూర్తి చేసుకున్న నూజివీడు ఏరియా ఆసుపత్రి నూతన భవనంలో ఎట్టకేలకు ఇటీవల వైద్య సేవలు ప్రారంభమయ్యాయి. మొత్తం 23 మంది వైద్యులు ఉండాల్సి ఉండగా, ఏడు వైద్యు ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పూర్తిస్థాయి సదుపాయాలు లేక రోగులు నిలువు కాళ్ళ మీద నిలబడక తప్పని పరిస్థితి. సాధారణ రోజుల్లో 250కి పైబడి అవుట్‌పేషెంట్లు నమోదు అవు తుండగా, సోమవారం 400 నుంచి 500 మంది వరకు ఓపీ నమోదవుతోంది. లేబర్ వార్డు (సీమాంక్, ప్రసూతి) విభా గంపై పలు ఆరోపణలు రోగుల నుంచి వినిపిస్తు న్నాయి. కాన్పుల విష యంలో ఇక్కడ కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు చేతులు తడపాలని, ఆడపిల్ల పుడితే ఒక రేటు, మగపిల్లవాడు పుడితే మరో రేటు కింద వెయ్యి నుంచి రూ. 2వేల వరకు వసూలు చేస్తున్నారని వాపోతున్నారు. వీల్‌చైర్లు, స్ట్రెక్చర్లు ఉపయోగించేందుకు సైతం డబ్బులు వసూలు చేస్తున్నారని, డొనేషన్ బుక్ పేరుతో సైతం ఈ వసూళ్లు సాగుతున్నాయంటూ నూజివీడు ఐద్వా కమిటీ అధ్యక్షురాలు నందూరి పద్మాంజలి, ఐద్వా నాయకులు బొబ్బిలి కుమారి ఆరోపిం చారు. దీనిపై సూపరింటెండెంట్ పద్మజారాణిని వివ రణ కోరగా డబ్బుల వసూలు తన దృష్టికి రాలే దని, విచారించి చర్యలు చేపడతానన్నారు. ప్రమాదాల ఘటనలో విషమంగా ఉన్న రోగుల ను విజయవాడకు రిఫర్ చేస్తున్నట్టు తెలిపారు. ఎన్టీఆర్ వైద్యసేవ కింద 110 శస్త్ర చికిత్సలు నిర్వహించినట్టు తెలిపారు. చింతలపూడిలో వేధిస్తున్న డాక్టర్ల కొరత చింతలపూడి: చింతలపూడి ఏరియా ఆస్పత్రిలో డాక్టర్ల కొరత తీవ్రంగా వేధిస్తోంది. 23 మంది డాక్టర్లు ఉండాల్సి ఉండగా ఎనిమిది మంది మాత్రమే ఉన్నారు. వచ్చిన డాక్టర్లు ఏదొక నెపంతో డిప్యూటేషన్‌పై ఇతర ప్రాంతా లకు వెళ్తున్నారు. రోగులు ప్రైవేటు ఆసుపత్రు లను ఆశ్రయించాల్సి వస్తోంది. ఆస్పత్రిలో గత సామాజిక ఆస్పత్రిగా ఉన్నప్పటి సౌకర్యాలే తప్ప అదనంగా ఒనగూరినవి ఏవీలేవు. రోజుకు పదికి పైగా ఎమర్జన్సీ కేసులు వస్తుంటాయి. మెరుగైన చికిత్సకు ఏలూరు, విజయవాడ, గుంటూరు తరలిస్తుంటారు. కేవలం ఎక్సరే సౌకర్యం మాత్ర మే ఉంది. స్కానింగ్, ఇతర వైద్య పరీక్షలకు పరికరాలు లేవు. పేరుకు వంద పడకలు. ఇందులో 20 పడకలకే ఇన్ పేషెంట్లకు, 10 పడకలు మెటర్నటీ వార్డు కోసం వినియోగిస్తు న్నారు. ఆపరేషన్ చేసేందుకు సివిల్ సర్జన్ లేక అవి కూడా పెద్దగా జరగడం లేదు. 2011లో వైద్యనిధి నిధులతో అప్పటి కలెక్టర్ వాణీప్రసాద్ రూ. 18 లక్షలతో పలు వైద్య పరీక్షల కోసం పరికరాలు అందించారు. అవి ఎక్కడ ఉన్నాయో కాని వినియోగించడంలేదు. పార్కింగ్ స్థలం లేదు. తగిన ఫర్నీచర్ లేక వృద్ధులు ఓపిలో కూర్చోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. రోజుకు 300లకు పైగా అవుట్ పేషెంట్లు వస్తుం టారు. డాక్టర్లు లేక పేషెంట్లు వెనక్కి తిరిగి వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయి. వంద పడకల ఆసుపత్రి భవనాలు ఆరేళ్లుగా నిర్మాణంలోనే ఉన్నాయి. ఇవి మంజూరై 13 సంవత్సరాలైనా అదిగో ఇదిగో అంటూ ఎదురుచూపులే .కైకలూరులో టెక్నీషియన్లు లేరు.. పరీక్షలూ లేవు కైకలూరు: కైకలూరు నియోజకవర్గంలో మొత్తం 14 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు ఉన్నాయి. వీటిలో నాలుగు కేంద్రాల్లో వైద్యాధికారుల కొరత ఉంది. మండవల్లి%–%1, గురజలో ఇద్దరు డాక్టర్లకు ఒకరు సెలవుపై వెళ్లారు. మూల్లలంక%–%1, కొల్లేటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు డాక్టర్లు లేరు. కలిదిండిలోని డాక్టరు వారంలో మూడు రోజులపాటు కొల్లేటికోటలో విధులు నిర్వహిస్తున్నారు. ఇది కొల్లేరు గ్రామాల్లో ఉన్న ఏకైక పీహెచ్‌సీ కావడంతో పందిరిపల్లిగూడెం, శృంగవరప్పాడు, గుమ్మళ్లపాడు, పెంచికలమర్రు, వడ్లకూటితిప్ప గ్రామాల్లోని ప్రజలంతా ఈ పీహెచ్‌సీకే వైద్య సేవల కోసం వెళుతుంటారు. వైద్యా?ధికారులు లేక ఆకివీడు, కైకలూరు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీతనపల్లిలో ల్యాబ్ టెక్నీషియన్ లేక కోరుకొల్లు ఆస్పత్రి నుంచి వచ్చి వారంలో మూడు రోజులపాటు సీతనపల్లి ఆస్పత్రిలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారు. మూల్లలంకలో ల్యాబ్‌టెక్నీషియన్ సెలవుపై వెళ్లారు. లోకుముడి, కొల్లేటికోట, మండవల్లి ఆసుపత్రిలో ల్యాబ్‌టెక్నీషియన్ లేడు. నియోజకవర్గ వ్యాప్తంగా ల్యాబ్‌టెక్నీషియన్‌ల కొరత వేధిస్తోంది. వర్షాకాలం కావడంతో పరీక్షలు చేసే అవకాశం లేక రోగులంతా ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది. మండవల్లి ఆస్పత్రిలో ఫ్లోరింగ్ దిగిపోయి అస్తవ్యస్తంగా మారింది. ఆస్పత్రి ఆవరణలో పశువులు సంచరి స్తున్నాయి. కలిదిండి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం చుట్టూ ప్రహరీ లేక పందులు, కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. ముదినేపల్లి పీహెచ్‌సీకి వెళ్లే రహదారి ఇరువైపులా దట్టంగా మొక్కలతో మూసుకుపోయింది. ఆ రహదారి ధ్వంసం అవడంతో రోగుల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. పేరుకే పెద్దాస్పత్రి.. వైద్య సేవల్లో అథమం ఏలూరు క్రైం : మెడికల్ కళాశాల ఏర్పాటుతో ఏలూరు ప్రభుత్వాస్పత్రికి మహర్దశ పడుతుందని, అన్ని సూపర్‌స్పెషాల్టీ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని, ఇక్కడ నుంచి రోగులు వేరే ఆస్పత్రులకు వెళ్లే పరిస్థితే ఉండదని రిఫరల్ అంటూ పెరగవని అధి కారులు, ప్రజా ప్రతినిధుల ప్రకటనలతో అంతా నమ్మారు. ఏలూరు ప్రభుత్వాస్పత్రిలో మెడికల్ కళాశాల 2023 ఏప్రిల్ 26న అధికారంగా ఎంబీబీఎస్ 150 అడ్మిషన్లతో ప్రారంభమైంది. మరోవైపు ఏలూరు ప్రభుత్వాస్పత్రిని సర్వజన ఆస్పత్రిగా మార్పు చేశారు. అయితే ఆస్పత్రిలో వైద్య సేవలు అంతంతమాత్రంగానే అందుతు న్నాయి. వైద్యులు, సిబ్బంది ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటలకు వరకు అందు బాటులో ఉండాల్సిందే. అత్యవసర విభాగంలో, వార్డుల్లో 24 గంటలు అందు బాటులో ఉండా లి. కాని ఉదయం 9 గంటలకు కొంతమంది వైద్యులు ఎఫ్ఆర్ ఎస్‌తో ఫొటో దిగి ఆ తర్వాత కన్పిం చడం లేదు. సిబ్బం దిది ఇదే దారి. ల్యాబ్‌లో సిబ్బంది కొరత, మౌలి క వసతులు లేక రోగులు ఇబ్బందులకు గురవు తున్నారు. అత్యవసర విభాగం నుంచి ప్రతి రోజు ఎక్కువ కేసులు విజయవాడకు రిఫరల్ చేస్తున్నారు. తల్లి బిడ్డల విభాగంలో సేవలపై ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. అక్క డకు వెళ్ళితే కుట్లు వేసిన తర్వాత అవి విడి పోతున్నాయని, ఇన్‌ఫెక్షన్స్ వస్తున్నాయని అంటున్నారు. గతంలో ఆసు పత్రిలో 70 వరకు ఏసీలు కొనుగోలు చేసినా కొన్ని ఏసీలను మరమ్మతుల నిమిత్తం పీకేశారు. తర్వాత ఏర్పాటు చేయలేదు. సర్జిక ల్ వార్డులో ఒకే ఒక బాత్‌రూమ్ పని చేస్తోంది. ఆస్పత్రిలో తరచుగా నీటి ఎద్దడి ఎదురవుతోంది. వార్డు లలో కిటికీలకు దోమ తెరలు లేవు. సిబ్బంది కొరతతో రోగి బంధువులే పేషెంట్లను స్ట్రెక్చర్లపైన, వీల్ చైర్‌లలో తీసుకువెళ్తున్న పరిస్థితులు ఉన్నాయి. మందులన్నీ సమృద్ధిగా ఉన్నప్పటికీ న్యూరో విభా గానికి సంబంధించిన గబాపెంటిన్ 300 ఎంజి టాబ్లెట్స్ నెలరోజులకు పైగా అందుబాటు లో లేక రోగులు బయట కొనుగోలు చేసుకుంటు న్నారు. ఆసుపత్రిలో సూపరింటెండెంట్, నలు గురు డిప్యూటీ సూపరింటెండెంట్లు, ఇద్దరు ఆర్ ఎంవోలు ఉన్నప్పటికీ సాధారణంగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, మెడికల్ సర్టిఫికెట్లు, ఇతర మెడికల్ సర్టిఫికెట్లు పొందేందుకు వీరు అందుబాటులో ఉండడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

